APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | ఆదివారం 4 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 96 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల

# నిర్మాణానికి శ్రీకారం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల ప్రాజెక్టుకు భూమిపూజ
- గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో రేపు ఈ కార్యక్రమం
- గత 28 నెలల్లో ప్రభుత్వం 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది



**అమరావతి**

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (గ్రామీణ్-+) 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి రేపు (అక్టోబరు 4) భూమిపూజ చేయనున్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 28 నెలల కాలంలో ఇప్పటికే 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది. గతేడాది నవంబరులో 3 లక్షలు, ఈ ఏడాది మార్చిలో 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించిన ప్రభుత్వం, ఇప్పుడు మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. - మిగతా3లో



## అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై

# పునఃపరిశీలన

- మంత్రి నారాయణకు సీఎం ఆదేశం
- రాజధాని గ్రామాల్లో 2014-19 మధ్య ఇచ్చిన గ్రామకంఠాల మినహాయింపులు పునఃపరిశీలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- నిబంధనల ప్రకారం గ్రామ కంఠాలను నిర్ధారించారా లేదా అనేది పరిశీలించాలని సీఎం ఆదేశాలు జారీ

**అమరావతి**

రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠాల అంశాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి సీఎంతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం 2014-19లో గ్రామకంఠాలుగా గుర్తించి భూసమీకరణ నుంచి ఇచ్చిన మినహాయింపులను పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించారు. నిబంధనల ప్రకారమే గ్రామకంఠాలను నిర్ధారించారా? మినహాయింపులు సక్రమంగా ఇచ్చారా? అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను సీఆర్డీఏ అథారిటీకి సమర్పించాలని సూచించారు. రాజధాని - మిగతా3లో

## ఆ ఎన్నికలన్నీ

# చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

## అమిత్ షా తెలంగాణ

# పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



## దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

# క్వాంటం వ్యాలీగా

# అమరావతి



- క్యూ-శివ, అమరావతి డిక్లరేషన్..
- పాన్ ఐఐటీ సమ్మిట్ లో కీలక ఘట్టాలను ఆవిష్కరించిన చంద్రబాబు
- డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు
- అమరావతిలో శాశ్వత పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం
- వచ్చే ఫిబ్రవరి నుంచి అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్
- క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో - మిగతా3లో

## ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం



- ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంది
- 23 క్లస్టర్స్‌లో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరోప్‌లకు వందేళ్లు పట్టింది
- దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయి
- వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుంది
- ఐటీ శాఖ మంత్రి లోకేశ్



## అంతా బాగుందనుకుంటే

# ప్రమాదమే..

- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పులపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## గోరంట్ల అన్న క్యాంటిన్ ఓపెనింగ్ కు... హోం మినిష్టర్ రాక.

**మంత్రి సవితమ్మ సొంత ఖర్చు తో ఏర్పాటు...ఈ నెల 6 న ప్రారంభం.**

**పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.**

**గోరంట్ల అక్టోబర్ 3 తెలుగు స్వరం.**



గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద ఈనెల 6న మంత్రి సవితమ్మ స్వంత ఖర్చుతో నిర్మించి ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర హోం మినిస్టర్ అనిత ముఖ్యఅతిథిగా రాబోతున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం రోజున పట్టణ చివర విజయ్ కుమార్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# క్రైమ్ కంట్రోల్ కు ..... ఆపరేషన్ త్రిశూల్..!!

.....డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

......పెనుకొండ సబ్ డివిజన్ పరేడ్ గ్రౌండ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవితలి

......ఘనంగా 'ఆపరేషన్ త్రిశూల్' అవగాహన సదస్సు

.....హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

**పెనుకొండ,అక్టోబర్,03: తెలుగు స్వరం.**

సమాజాన్ని వేధిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టి, 'జీరో డ్రగ్స్' సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని సర్కిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్ ఆర్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన 'పోలీస్ పరేడ్ గ్రౌండ్'ను మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆపరేషన్ త్రిశూల్ -- అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్" బృహత్తర అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు.మంత్రి సవిత మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం -- ప్రజా భాగస్వామ్యం యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

**విద్యార్థులకు దిశానిర్దేశం:**

విద్యార్థులు చెడు వ్యసనాలకు, సెల్‌ఫోన్ అతి వినియోగానికి దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. పరిమితంగా ఫోన్ ఉపయోగిస్తూ చదువు, క్రీడలు, క్రమశిక్షణకు ప్రాధాన్యత - మిగతా3లో







# ప్రొద్దుటూరులో.... జల జీవన్‌కు జీవం..!!

.....సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పర్యటనకు.... పకడ్బందీ ఏర్పాట్లు.

తాగునీటికై....30 వేల కోట్లతో జల జీవన్ మిషన్

ఏర్పాట్లను పరిశీలించిన.....జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత






**ప్రొద్దుటూరు (బ్యూరో ఇన్చార్జ్) అక్టోబర్ 3 తెలుగు స్వరం.**

ప్రొద్దుటూరులో రూ.30 వేల కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో తాగునీటి కల్పన ప్రాజెక్టును ఈ నెల 5వ తేదీన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లాలో ఉన్న అన్ని నియోజక వర్గాల నుంచి లక్ష మందికిపైగా ప్రజలు తరలొస్తున్నారన్నారన్నారు. సీఎం,డిప్యూట సీఎం రాక నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలొస్తుండడడంతో పటిష్ట బందోబస్తు చేపడుతున్నామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రొద్దుటూరులో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో - మిగతా3లో

# పేదవారి గుండు చప్పుడు ఆర్డిటి..!!

.....విద్యాభివృద్ధికి ఆర్‌డీటీ సేవలు మరువలేనివి

.....కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్‌డీటీ ఒక కల్పవృక్షం

.....విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

....ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ వచ్చేలా తాను కూడా కొంత భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నా.

....సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ మంజూరు.

....బీడు పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్డిటి సహకారంతో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.




**పుట్టపర్తి అక్టోబర్ 3 తెలుగు స్వరం.**

రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, చిన్నారులు, రైతులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ఆర్‌డీటీ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్‌డీటీ ఒక కల్పవృక్షంలా అండగా నిలుస్తోందని కొనియాడారు. బీడుపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో ఆర్‌డీటీ సహకారంతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యను కొనసాగించేందుకు ఆర్‌డీటీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదన్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా పాఠశాలలకు హాజరు పెరగడంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ మంజూరు ప్రక్రియలో అసెంబ్లీ లో ఈ సమస్య ను సీఎం చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ బాబు - మిగతా3లో

# పేదవారి గుండు చప్పుడు ఆర్డిటి..!!

-మొదటిపేజీ తరువాయి

దృష్టికీ తీసుకెళ్లి బాధ్యత గా తాను భాగస్వామిగా పాలు పంచుకోవడం ,ఉమ్మడి అనంతపురం జిల్లా కు చెందిన మిగతా ప్రజా ప్రతినిధుల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ వచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాధించిన విజయాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ఆర్‌డీటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగేందుకు కృషి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అందుకు ఆ సంస్థ యాజమాన్యానికి,సిబ్బందికి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా అనేక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు.విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ.10,120 కోట్లతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పేదల అభ్యున్నతి, మహిళా--శిశు సంక్షేమం, నీటి సంరక్షణ, పండ్ల తోటల పెంపకం, పేదల ఆరోగ్య భద్రత, జీవనోపాధుల కల్పన వంటి అనేక రంగాల్లో ఆర్‌డీటీ సంస్థ అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్, మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్‌తో పాటు ఆర్‌డీటీ ఉద్యోగులు, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రగతిలో ఆర్‌డీటీ సంస్థ పాత్ర ఎంతో కీలకమన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల్లో విద్య, వైద్యం, నీటి సంరక్షణ, వ్యవసాయం, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో ఆర్‌డీటీ అందిస్తున్న సేవలు వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. గతంలో ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ ఎంతో కష్టపడి తాము విద్యలో రాణించామని అందుకే తాము అత్యుత్తమ పదవులను పొందామని గుర్తు చేశారు. చదువు కుంటే ఎక్కడైనా రాణించ వచ్చునని ఏదైనా సాధించగలుగుతామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆర్డిటి అందించిన సైకిళ్లు పేద విద్యార్థులకు ఎంతో వరం అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. బీడుపల్లి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా బీడుపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల లోని సుమారు 68 మంది విద్యార్థులకు ఆర్ డి టి సంస్థ ద్వారా రూ 4 లక్షల రూపాయల వ్యయంతో అందించిన సైకిళ్లను పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డీఈవో కిష్టప్ప, ఆర్డిటి సంస్థ ప్రతినిధులు మోహన్ మురళి , హనుమంతప్ప సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు,స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమలేశు వైస్ చైర్మన్ లావణ్య భాయి ఎంఈఓ అబ్దుల్ మాలిక్ , స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్‌డీటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఇటీవలే ఈ 3 లక్షల ఇళ్లను కేటాయించింది. దీంతో ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయంలో, వచ్చే ఏడాది మార్చి నాటికి మరో 4.20 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**దేశంలోనే తొలిసారిగా 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ**

ఈ కార్యక్రమంతో పాటు, గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టుకు కూడా చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, సీఎస్ఐఆర్-సీబీఆర్ఐ (రూర్కీ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో 177 ఇళ్లను నిర్మించనున్నారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా అత్యంత వేగంగా, తక్కువ శ్రమతో నిర్మాణం పూర్తి చేయడం, నిర్మాణ వ్యర్థాలను తగ్గించడం, నాణ్యత, పటిష్ఠతను పెంచడం సాధ్యమవుతుందని అధికారులు వివరిస్తున్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

సీఎం చంద్రబాబు ఆదివారం ఉదయం 10:15 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 10:35 గంటలకు బుర్రిపాలెం చేరుకుంటారు. ఉదయం 10:40 గంటలకు 3డీ ఇళ్ల నిర్మాణ పైలట్ ప్రాజెక్టుకు భూమిపూజ చేసి, అనంతరం లబ్ధిదారులతో సమావేశమవుతారు. 11:10 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 1:35 గంటలకు తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

# అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై పునఃపరిశీలన

-మొదటిపేజీ తరువాయి

పరిధిలోని 29 గ్రామాల్లో 2014-19 మధ్య గ్రామకంఠం కింద పరిగణించిన భూములను భూసమీకరణ నుంచి మినహాయించారు. రాజధాని ప్రకటన చేసే నాటికి ఉన్న గ్రామకంఠాలతో పాటు విస్తరించిన ప్రాంతాలను ఉపగ్రహ చిత్రాలు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా గుర్తించారు. వాటితో పాటు గ్రామాలను ఆనుకుని ఉన్న పొగాకు బ్యారెన్‌లు, పశువుల కొట్టాలు తదితర నిర్మాణాలను కూడా నిబంధనల మేరకు మినహాయింపుగా పరిగణించారు. ఇందుకుగానూ సీఆర్డీఏ కొన్ని నిబంధనలు రూపొందించింది.

**698 దరఖాస్తులు 17 మందికే అర్హత**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ స్థలాలను గ్రామకంఠాలుగా పరిగణించి భూసమీకరణ నుంచి మినహాయించాలని 698 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వీటి పరిశీలనకు ప్రభుత్వం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిటీ 17 మందికి మాత్రమే మినహాయింపు ఇచ్చేందుకు అర్హత ఉందని తేల్చింది. దీంతో దరఖాస్తు చేసుకున్న మిగతా రైతుల్లో అసంతృప్తికి కారణమైంది.

**గత మినహాయింపులపై ఆరోపణలు**

2014-19 మధ్య కొందరికి నిబంధనలకు విరుద్ధంగా గ్రామకంఠాల నుంచి మినహాయింపులు ఇచ్చారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొందరు సీఆర్డీఏ అధికారులు లబ్ధిదారులతో కుమ్మక్కయ్యారంటూ వారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ సీఎంతో చర్చించగా, గతంలో ఇచ్చిన మినహాయింపులన్నీ పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. మరోవైపు గ్రామకంఠాల మినహాయింపులపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 2014 డిసెంబరు 8ను కటాఫ్ తేదీగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు జరిగిన ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిగణించినట్లు వెల్లడించింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తేదీ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని స్పష్టం చేసింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించారు. అపరిష్కృత దరఖాస్తుల పరిశీలనకు 2026 జనవరిలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని సీఆర్డీఏ స్పష్టం చేసింది.

# గ్లోబల్ హార్టికల్చర్ హబ్ సభ భారీ సక్సెస్.

**రాయచోటి :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన హార్టికల్చర్ హబ్ సభ భారీ సక్సెస్ అయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల కాదర భాష పేర్కొన్నారు. శనివారం రాయచోటి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గాజుల ఖాదర్ బాషా

# పెనుకొండ ఘధంగ్ స్ట్రీట్‌లో బోరుబావి పనులకు శ్రీకారం

**మంత్రి సవిత ఆదేశాలతో పనులు ప్రారంభించిన శ్రీరాములు**



పెనుకొండ అక్టోబర్ 3 తెలుగు స్వరం: పెనుకొండ పట్టణంలోని 16వ వార్డు ఘధంగ్ స్ట్రీట్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరుబావి ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. వార్డు పర్యటనలో భాగంగా కాలనీలో పర్యటించిన మంత్రి సవితకు స్థానికులు తాగునీటి సమస్యను వివరించారు. స్పందించిన మంత్రి బోరుబావి ఏర్పాటు చేయాలని సూచించారు. మంత్రి సూచనల మేరకు ఘధంగ్ స్ట్రీట్ సమీపంలోని ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్ సర్కిల్ వద్ద బోర్‌వెల్ తవ్వకం పనులను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ కాలనీవాసుల తాగునీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి బోరుబావి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, 16వ వార్డు ఘధంగ్ స్ట్రీట్ కాలనీవాసులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న మంత్రి సవితకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రైమ్ కంట్రోల్ కు .....ఆపరేషన్ త్రిశూల్..!!

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలన్నారు. స్థానికంగా పారిశ్రామికాభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, వాటిని అందుకునేలా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

**మహిళల భద్రత అందరి బాధ్యత:**

సమాజంలో మహిళలకు పూర్తి భద్రత, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

**రోడ్డు భద్రతా నిబంధనల పాటింపు:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ లైటింగ్, రైతు బజార్, ఆసుపత్రి అభివృద్ధి వంటి నిరంతర వినూత్న కార్యక్రమాలు చేపట్టడాన్ని కొనియాడారు.పిల్లల ఆటపాటలు, శారీరక వికాసానికి ఈ ప్లేగ్రౌండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇటువంటి ముఖ్యమైన ప్రాజెక్టును మంజూరు చేసిన మంత్రి గారికి మరియు సమర్థవంతంగా పూర్తి చేసిన పోలీస్ డిపార్ట్‌మెంట్ (శ్రా) కి అభినందనలు తెలిపారు.జిల్లాలో ఎన్నో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా, వాటిని పిల్లల క్రీడలు మరియు కమ్యూనిటీ అవసరాల కోసం వినియోగించేలా పోలీస్ శాఖ సహాయంతో మరిన్ని ప్లేగ్రౌండ్‌లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.కాలనీ వాసులు మరియు స్థానిక ప్రజలు ఈ స్థలాన్ని క్రమశిక్షణతో ఉపయోగించుకుంటూ పరిశుభ్రంగా కాపాడుకోవాలని కోరారు.

జిల్లా ఎస్పి మాట్లాడుతూ... ఒకప్పుడు ముళ్లకంపలు, పాములు, పిచ్చి గడ్డితో ఉపయోగం లేకుండా ఉన్న ఈ స్థలాన్ని శుభ్రం చేసి పెనుకొండ సబ్ డివిజన్ పరిధిలో పరేడ్ గ్రౌండ్‌గా తీర్చిదిద్దామని ఎస్పీ తెలిపారు. ఈ మైదానం కేవలం పరేడ్ గ్రౌండ్‌గా మాత్రమే కాకుండా స్థానిక ప్రభుత్వ పాఠశాల, సరస్వతీ స్కూల్ విద్యార్థులకు, కోట వీధి నివాసితులకు మరియు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే ప్రజలకు బహుళ ప్రయోజనకర కమ్యూనిటీ గ్రౌండ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ మైదానాన్ని తమ సొంత మైదానంగా భావించి, ప్రాంగణంలో చెత్త చెదారం వేయకుండా పరిశుభ్రంగా పర్యవేక్షించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నేరాల నియంత్రణకు 'ఆపరేషన్ త్రిశూల్' పేరుతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా డ్రగ్స్ రహిత సమాజం మహిళలపై జరిగే నేరాల అడ్డుకట్ట రోడ్డు ప్రమాదాల నివారణలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం చేశారు.

**మహిళల మరియు ప్రజల రక్షణ కోసం: 112**

డ్రగ్స్ సంబంధిత సమాచారం మరియు ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్: 1972 ను వినియోగించుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో.... జల జీవన్ కు జీవం..!!



-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సీఎంచంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విస్తృతంగా చేపడుతోందన్నారు. రాయలసీమలో పెద్ద ఎత్తున సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రెండ్రోజుల కిందట రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్ కు శ్రీకారం చుట్టామని మంత్రి సవిత గుర్తిచేశారు. పల్లెపండుగ 3.0 పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ప్రొద్దుటూరులో తాగునీటి కల్పనకు రూ.30 వేల కోట్ల జలజీవన్ మిషన్ నిధులు వెచ్చించనున్నామన్నారు. ఈ ప్రాజెక్టుకు ఈ నెల 5వ తేదీన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, పలువురు మంత్రులు పాల్గొనబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

అధికారులతో సమీక్ష..

అంతకుముందు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత నేతృత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏర్పాట్లను మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి,కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, లక్షకు పైగా ప్రజల వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో మార్గమధ్యంలో తాగునీటి ట్యాంకులు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణంలో చల్లని గాలి వీచేలా కూలర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు మంత్రి సవిత సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి. అబ్జర్వర్ యనమల సుధాకర్.



**అమరాపురం అక్టోబర్ 3 తెలుగు స్వరం,** మడకశిర నియోజకవర్గం టిడిపి పార్టీ ఎన్నికల అబ్జర్వర్ గా యనమల సుధాకర్ పర్యటించారు అందులో భాగంగానే అమరాపురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గ మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు, నియోజకవర్గ అబ్జర్వర్ యనమల సుధాకర్ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా యనమల సుధాకర్ మాట్లాడుతూ అమరాపురం మండలంలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని టిడిపి కార్యకర్తలకు నాయకులకు సూచించారు.వెనకబడిన పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తూ గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతాను చేసి స్థానిక సంస్థలలో పసుపు జెండాని ఎగరవేయాలని మరియు వెనకబడిన పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని స్థానిక నాయకులను ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఇతర సమస్యలపై ప్రజాప్రతినిధులు నాయకుల నుంచి అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత చురుకుగా పనిచేయాలని కూటమై ప్రభుత్వంలో అన్ని పంచాయతీల అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకు వెళ్ళడమే మీ లక్ష్యం అంతా కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై మనసును కేంద్రీకరించాలని ఆయన మండల దేశం పార్టీ నాయకులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్ మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప ,మంజు తారక్, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప మాజీ సర్పంచులు ప్రకాష్ హనుమంత రాయప్ప మీసేవ నిరంజన్ పంచాయతీ కన్వీనర్లు రామన్న నాగరాజు, తిప్పజ్జ, బిఎస్ నాగరాజు గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, డీలర్లు శ్రీనివాసు శాంత వీరప్ప డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి వివేక్ తిమ్మారెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**సోమందేపల్లి అక్టోబర్ 3 తెలుగు స్వరం:** మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి ఓంకార్ ఆదేశాల మేరకు పాఠశాలలో కంటి వైద్యాధికారి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 38 మంది విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, ఆరోగ్య పర్యవేక్షకుడు రవీంద్ర, ఏఎన్ఎంలు జ్యోతి, ఆశావర్కర్లు నిరోషా, రజియా, అశ్విని, భారతి, మల్లేశ్వరి, రత్నమ్మ లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే దే యంగా పనిచేయాలి టిడిపి అబ్జర్వర్ సుధాకర్.





**అమరాపురం అక్టోబర్ 3 తెలుగు స్వరం :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్క టిడిపి నాయకుడు కార్యకర్త పని చయాలని నియోజకవర్గ అబ్జర్వర్ సుధాకర్ తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం రత్నగిరి, గుడ్డుగుర్కి ,టీడీపీ నాయకులతో అబ్జర్వర్ సుధాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై మడకశిర అబ్జర్వర్ సుధాకర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు రొల్లా సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసి, కార్యకర్తల సమన్వయంతో పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని సుధాకర్ సూచించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్. గురుమూర్తి, ఏపీఐసీ డైరెక్టర్ రామకృష్ణ, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి యం పాండురంగప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మంజు, మండల క్లస్టర్ కో కన్వీనర్ మారుతి, సింగల్ విండో డైరెక్టర్ భరత్, నాగరాజు, మాజీ ఎంపీపీ కిష్టప్ప,తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సేవలు అభినందనీయం.

....మందలపల్లిలో ఘనంగా అంగన్వాడి ఉత్సవం -- పోషణ మాసోత్సవం.

సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి. సుబ్బారెడ్డి.



**గోరంట్ల అక్టోబర్ 3 తెలుగు స్వరం.** గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, చిన్నారులు--గర్భిణులు--బాలింతల ఆరోగ్యం, సమతుల్య ఆహారం మరియు పోషకాహార ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో అంగన్వాడి ఉత్సవం మరియు పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోరంట్ల మండలం సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, మందలపల్లి సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, సుబ్బా రెడ్డి భాస్కర్ రెడ్డి, బీజేపీ జిల్లా మీడియా ఇంచార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు .
ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య అవగాహన, ఎదుగుదల పర్యవేక్షణ వంటి అనేక సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారుల ఎదుగుదలకు, గర్భిణులు మరియు బాలింతల ఆరోగ్యానికి ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం ఎంతో అవసరమని వివరించారు. ఇంట్లో అందుబాటులో ఉండే పప్పులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు తదితరాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.గోరంట్ల సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన ఆహార పదార్థాలని, జొన్నలు, రాగులు, కొర్రలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో వినియోగించడం ద్వారా పోషక విలువలను పెంచుకోవచ్చని తెలిపారు.
గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, మహిళలు మరియు పిల్లల సంక్షేమానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. పోషకాహారంపై ప్రతి కుటుంబం అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.టీడీపీ సీనియర్ నాయకులు జయరాం రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలికి మంచి ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమని, పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.సుబ్బారెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో మన పెద్దలు వినియోగించిన సంప్రదాయ, ప్రాచీన వంటకాల్లో అనేక పోషక విలువలు ఉన్నాయని, స్థానికంగా లభించే పదార్థాలతో తయారు చేసే సంప్రదాయ వంటకాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, మహిళలకు నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు.
అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, చంద్రకళ, పద్మలత, సుజాత, సౌమ్య, పద్మాబాయి, సహాయకురాలు శ్రావణిలను పంచాయతీ నాయకులు ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్థాయిలో మహిళలు, చిన్నారులతో నిరంతరం అనుసంధానమై పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.
కార్యక్రమంలో బీజేపీ జిల్లా మీడియా ఇన్‌చార్జి శ్రీనివాసులు, కూటమి నాయకులు చలపతి, ప్రభాకర, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియాంకతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సదస్సును జయప్రదం చేయండి -- బాలస్వామి

## గోనిపెంటలో కరపత్రాలు విడుదల



**పెనుకొండ అక్టోబర్ 3 తెలుగు స్వరం:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కదిరి ఎన్జీ హోమ్, ఆర్అండ్‌బీ బంగ్లా ఎదురుగా జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు బాలస్వామి తెలిపారు. పెనుగొండ నియోజకవర్గంలోని గోనిపెంట పంచాయతీ భూ పోరాట కేంద్రంలో జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ.. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
గ్రామీణ కష్టజీవులకు భూమి పంపిణీ చేయాలని, పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం చేసే విధంగా ఉన్న అసైన్డ్ భూముల భూ బదలాయింపు చట్ట సవరణను రద్దు చేయాలని కోరారు. భూమిని నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు, దళితులు, గిరిజనులు సత్యసాయి జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్నారని, వీరిలో వ్యవసాయ కార్మిక మహిళల సంఖ్య కూడా అధికంగా ఉందని బాలస్వామి పేర్కొన్నారు. సెంటు భూమి కూడా సొంతంగా లేకుండా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న భూమిలేని పేదలు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. మరోవైపు కొద్దిమంది భూస్వాముల చేతుల్లో అధిక శాతం భూములు కేంద్రీకృతమై ఉన్నాయని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా అనేక దశల్లో భూ సంస్కరణల చట్టాలు వచ్చినప్పటికీ, వాటిలోని లోపాలు, పాలకుల చిత్తశుద్ధి లోపం కారణంగా వాటి ప్రయోజనాలు పేదలకు పూర్తిస్థాయిలో అందడం లేదని బాలస్వామి అన్నారు. తమకు దక్కాల్సిన భూములు కళ్లముందే అన్యాక్రాంతం అవుతున్నాయనే ఆవేదన పేదల్లో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసైన్డ్ భూముల భూ బదలాయింపు చట్టంలో సవరణ చేయడం వల్ల పేదల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములు కూడా భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ పేదలకు స్థలాలు కేటాయించలేదని బాలస్వామి విమర్శించారు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ సంస్థలకు కేటాయించే విధానాన్ని నిలిపివేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పథకాన్ని రద్దు చేయాలని, ఉపాధి కూలీలకు రోజుకు కనీసం రూ.600 వేతనం చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని కోరారు. ఈ అంశాలపై జిల్లా సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు బాలస్వామితో పాటు పెనుగొండ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజన్నప్ప, నారాయణ, రాములప్ప, అశ్వతప్ప, శంకరప్ప, రమణప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి వాయిదా పడ్డ పాఠశాలల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ఎన్నికలు....

చైర్మన్ ఎన్నికల్లో తమ వ్యక్తి చైర్మన్ దక్కాలనిఇరువర్గాల

వాదోపాలతో రద్దయిన జౌకల, పెడబల్లి పాఠశాలల చైర్మన్ ఎన్నికలు.....



**నంబులపూలకుంట, అక్టోబర్ 3 తెలుగు స్వరం (బ్యూరో)** రాజకీయ వర్గపోరుతో పాఠశాలలచైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడిన సంఘటన నంబుల పూలకుంట మండలంలో పెడబల్లి ప్రాథమికోన్నత, జౌకల ప్రాథమికోన్నత పాఠశాలలోనెలకొంది, ఇటీవల జరిగిన పాఠశాలల కమిటీ చైర్మన్ ఎన్నిక మండలంలో చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక 57 పాఠశాలల్లో నిర్వహించారు. కేవలం రెండు పాఠశాల మాత్రమే వాయిదా పడ్డాయి. రెండు పాఠశాలలకు అధికారులు శనివారం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఇందులో రెండు రాజకీయ వర్గాల వైపు పోటీ పడ్డారు. ఒక రాజకీయ వర్గానికి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ పోటీలో నిలబడిన వారికి మెజారిటీ ఉన్నప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని పెనుబల్లి మహిళలు ఆగ్రహించి ఎన్నికల పరిశీలనా అధికారం నిలదీశారు. ఈ రెండు పాఠశాలలో చైర్మన్ ఎన్నిక వైస్ చైర్మన్ ఎన్నికకు హాజరైన ఎన్నికల పరిశీలకులు, రెండు వర్గాలు చెందినవారు పోటీలో ఉండగా వారు వాదోపాలు చేసుకోవడం వల్ల ఎన్నికకు హాజరు కాకుండా కొంతమంది వెళ్లిపోయారు. దీంతో ఎన్నికల పరిశీలకులు మరోసారి వాయిదా వేయక తప్పలేదు. అయితే పాఠశాలల చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక మరోసారైనా ప్రశాంతంగా జరుగుతుందా లేక ఇలానే వాయిదా పడుతుందా అని ప్రజల్లో చర్చ నిమిషంగామారింది. పెడబల్లి,పాఠశాల ఎన్నికలకు హాజరైన పరిశీలకులు కె శ్రీ హరి ప్రసాద్, రాజశేఖర్, సుధాకర్ రెడ్డి, గంగాధర్, వీరితోపాటు జౌకల ప్రాథమికోన్నత పాఠశాలకు హాజరైన ఎన్నికల పరిశీలకులకు తలనొప్పిగా మారింది. గొడవలు జరగకుండా ఎస్ఐ కృష్ణమూర్తి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా వి అగ్రహారం కంకర గ్రామంలో అంగనవాడి మాసొస్తవాలు.



**అమరాపురం అక్టోబర్ 3 తెలుగు స్వరం,** మండల పరిధిలోని వి. అగ్రహారం, కేంకర గ్రామంలో గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంగనవాడి మాసొస్తవాలు నిర్వహించారు. శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నక్క పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలింతలకు చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించి పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందించాలని, బాలింతలకు అందించే కోడిగుడ్లు చిక్కి నిత్యవసర సరుకులను సకాలంలో బాలింతలకు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను సకాలంలో బాలింతలకు గర్భవతులకు చిన్నారులకు అక్కడ వడ్డించే ఆహారం కూడా పరిశుభ్రంగా ఉండాలని నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నక్క తెలిపారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్ మాజీ సర్పంచ్ ధనుంజయ అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి అనసూయ, చంద్రకళ, రత్నమ్మ ఏఎన్ఎం పవిత్ర బాలింతలు, గర్భవతులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవిత

రూ.20 కోట్లతో హెచ్ఏఎం నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ పనులు

సొంత నిధులతో రూ.5 లక్షలతో నిర్మించిన పార్కు ప్రారంభం

మరో రెండు చోట్ల రూ.30 లక్షలతో సీసీ రోడ్లకు భూమిపూజ



**పెనుకొండ అక్టోబర్ 3 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పెనుకొండలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవితమ్మ ప్రారంభించడంతో పాటు, మరికొన్ని అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పెనుకొండలోని చావిడి వద్ద ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు మంత్రి సవితమ్మ తన సొంత నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు విశ్రాంతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అనంతరం రామాలయం స్ట్రీట్ వద్ద రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అలాగే భోగసముద్రం చెరువు వద్ద రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు హెచ్ఏఎం (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) నిధులతో పెనుకొండ పట్టణంలో రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి సవితమ్మ శంకుస్థాపన చేసి శిలాఫలకంను ఆవిష్కరించారు . ఈ నిధులతో పట్టణ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సెంట్రల్ డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పెనుకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పట్టణంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం.



**అమరాపురం అక్టోబర్ 3 తెలుగు స్వరం :** మడకశిర నియోజకవర్గం లోని గుడిబండ మండలం మైనగానిపల్లి గ్రామం నందు ఉన్న అంగనవాడి కేంద్రంలో పౌష్టిక ఆహార మాసోస్తవం 2026 సందర్భంగా సిడిపిఓ రహమతీయ అధ్యక్షతన సూపర్వైజర్ కమలమ్మ, అంగన్వాడి కార్యకర్త నాగరత్నమ్మ ల సమక్షంలో జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లురొప్పం,మైనగానపల్లి, ఎన్.ఆర్.రొప్పం గ్రామం నందు ఉన్న గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ట్రస్ట్ అధ్యక్షుడు వరప్రసాద్ చేతుల మీదుగా చీరలు అందించడం జరిగింది. అలాగే అంగనవాడి కేంద్రం నందు ఉన్న 50 మంది విద్యార్థులకుబ్యాగులు పంపిణీ చేయడం జరిగినది. అంగన్వాడీ కార్యకర్తలు భోజనాలు వండి అందరికీ వడ్డించి కార్యక్రమానికి ఆహ్వానితులైన పెద్దలందరికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వరప్రసాద్, సిడిపిఓ,సూపర్వైజర్, రాళ్లపల్లి పంచాయితీ అంగన్వాడీ కార్యకర్తలు, మహిళాకానిస్టేబుల్ పుష్పలత, నరసింహమూర్తి, విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, చంద్రప్ప, లక్ష్మీకాంతప్ప, వైకే కృష్ణప్ప నాగేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు..

## మధ్యాహ్నానికి మూతపడ్డ పెడబల్లి గ్రామ సచివాలయం...




**నంబులపూలకుంట, అక్టోబర్ 3 తెలుగు స్వరం (బ్యూరో)** ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన కార్యాలయానికి తగిన సిబ్బందిని నియమించినప్పటికీ అధికారులు సమయపాలన పాటించకుండా డుమ్మా కొడుతున్నారు. ఇది నంబులపూలకుంట మండలంలో జరుగుతున్నాయి. శనివారం పెడబల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఒక వైపు జరుగుతున్న గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం సిబ్బంది లేకుండా మధ్యాహ్నానికి మూసివేసి వెళ్లిపోయారు. అక్కడున్న స్థానిక ప్రజలు సమస్యలపై వచ్చిన వాళ్లు వెనుదిరుగాక తప్పలేదు. ఇలాంటి ఘటనలు జరుగుతున్న సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అనేది ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గ్రామ సచివాలయాన్ని స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయముగా పేరు ప్రతిపాదించారు. నంబులపూలకుంట మండలంలో గ్రామ సచివాలయం పేరు మార్పు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా మారారని ప్రజల నుంచి ఆరోపణలు లేకపోలేదు. పెడబల్లి స్వర్ణ గ్రామ కార్యాలయం మధ్యనానికి మూసివేసిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881